### ధరణి ఉండాలె



ధర్మసాగర్ : ధరణి ఉండాలె.. ధరణితోనే రైతుల భూములకు రక్షణ.. ఈ పోర్టర్ ద్వారా రైతుల భూములు భద్రంగా ఉన్నాయి. గతంలో ఇది లేక పోవడంతో భూములు చేతి రాతలతో పట్వార్లు భూములను మార్చేవారు. ఇప్పుడు మార్చే అవకాశం లేదు. కాంగ్రెసోళ్లు దీనిని తీసేసి దీని ప్లేస్‌లో భూమాతను తీసుకొస్తే భూములకు రక్షణ ఉండదు. ధరణితో మన చేతుల్లోని ఫోన్‌లో కూడా మన పేరున భూమిని మనం చూసుకునే మంచి అవకశం ఉంది. అంతే కాకుండా ఏమైన రైతుగా నాకు అపతొస్తే అమ్ముకునేందు కోసం కోనే వారు కూడా పట్టా భూమి అని చూసుకునే అవకాశం ఉంది. దీనిని తీసివేయాకూడదు. ధరణిని ఉంచాలే.

**- చిర్ర కుమార్. రైతు, దేవునూర్**

### బీఆర్ఎస్ పాలనలోనే నాణ్యమైన కరెంట్..



ధర్మసాగర్ : బీఆర్ఎస్ పాలనలో నాణ్యమైన కరెంట్ వస్తోంది. తెలంగాణ రాకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరెంట్‌కు చాలా తిప్పలు ఉండే. కానీ, సీఎం కేసీఆర్ వచ్చాక కరెంట్ కష్టాలు లేకుండా చేసిండ్రు. అంతే కాకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నరు. కరెంట్ సమస్య లేనేలేదు. కాంగ్రెసోళ్లు రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని చెప్పుతుండ్రు. కానీ, వారు చెప్పిన మూడు గంటల కరెంట్ రైతులకు సరిపోదు. 10హెచ్‌పీ మోటర్లు కూడా చాలా మందికి లేవు. గ్రామాల్లో చిన్న సన్న కారు రైతులు ఉంటరు. ఇప్పుడు ఇచ్చే కరెంట్ మంచిగానే ఉంది. ఈ విధంగా కరెంట్ వస్తే సరిపోతుంది. దీనిని కొనసాగించాలి. అది సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుంది. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలే. రైతుల పక్షాన బీఆర్ఎస్‌కు మద్దతుగా ఉంటా.

**- ఎండీ లాల్ మహ్మద్, రైతు, ధర్మసాగర్**



## మాదిగ జాతి అస్తిత్వాన్ని వాడుకుంటున్న ఇందిర

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశ్



మాట్లాడుతున్న ఎం వెంకటేశ్

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 25 : ఎన్నికలప్పుడే మాత్రమే మాదిగలు గుర్తుకు వచ్చే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఎన్నికల్లో గెలిచేందుకు మాత్రమే మాదిగ జాతి అస్తిత్వాన్ని వాడుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాచర్ల గణేశ్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గెలిస్తే నియోజవకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేస్తావో చెబుతూ ఓట్లు అడగాలి కానీ, అసత్య ప్రచారాలు, వ్యక్తి గత విమర్శలు చేయడం, మచ్చలేని మనిషిని విమర్శిస్తే గ్రామాల్లో అడుగు పెట్టనివ్వమని కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరను హెచ్చరించారు.

**దళితులను గుర్తించింది కేసీఆరే..**

పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చాలని అందులో భాగంగా దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. కరోనా కారణంగా ఎక్కవ మంది దళితులకు పథకం అందించలేక పోయారని వారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారానికి మరో నాలుగు రోజుల్లో జరిగే ఎన్నికల్లో కడియం శ్రీహరికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సింగపురం జగన్, జీడీ రమేశ్, కందుల గట్టయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతికుమార్, ఇల్లందుల విజయ్, గాదే అనిల్, గుండె రంజిత్, త్రిశూల్, శ్రీనాద్, బీఆర్ఎస్ ముఖ్య శ్రేణులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ఎజెండాగా పనిచేస్తా

- **అవినీతి, అక్రమాలకు తావులేకుండా కృషి**
- **అబద్ధాల కాంగ్రెస్‌కు ఓట్లతోనే బుద్ధి చెప్పాలి**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**
- **ఉప్పగల్లు, కూనూరు, జఫర్‌గఢ్ గ్రామాల్లో ప్రచారం**

జఫర్‌గఢ్, నవంబర్ 25 : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే ఎజెండాగా పని చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఉప్పుగల్లు, కూనూరు, జఫర్‌గఢ్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో కడియం శ్రీహరి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చారని, ప్రజలు ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా సేవ చేస్తానన్నారు. ఎమ్మెల్యేగా తనకు ఒకసారి అవకాశాం కల్పిస్తే గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతానన్నారు. అవినీతికి పాల్పడలేదని, కమిషన్లు, భూ కబ్జాలకు పాల్పడలేదన్నారు. రాజకీయాలను ప్రజా సేవకే వినియోగించాను తప్ప ఏనాడు ప్రజలకు తలవంపులు తెచ్చేలా పని చేయలేదని శ్రీహరి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల వ్యవసాయానికి నాణ్యమైన విధ్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కడియం శ్రీహరి తెలిపారు. కాంగ్రెస్, నాయకులు ఓట్ల కోసం గ్రామాల్లోకి వచ్చినపుడు వారు పాలించే రాష్ట్రాల్లో అమలయ్యే సంక్షేమ పథకాలపై నిలదీయాలన్నారు. ప్రజలందరూ తనకు ఒకసారి అవకాశం కలిగిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథం లో ఉండేలా పాటుపడుతానని శ్రీహరి హామీ ఇచ్చారు. తన గెలుపునకు అన్ని కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు మద్దతు పలకాలని ఆయన కోరారు.

**కడియం శ్రీహరికి భారీ స్వాగతం పలికిన ప్రజలు..**

మండలంలోని ఉప్పుగల్లు, కూనూరు, జఫర్‌గఢ్ గామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి ఆయా గ్రామాల ప్రజలు భారీ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ, పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, స్టేషన్ ఘన్‌పూర్ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనుకయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఇల్లందుల కుమార్, గాదెపాక సువర్ణ, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, రాజేశ్‌నాయక్, ఇల్లందుల శ్రీనివాస్, గాదెపాక సుధాకర్‌బాబు, పెద్దిరెడ్డి, అశోక్, ధనుంజయ్, సంపత్, కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కడియం శ్రీహరి

# జోరుగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం..



రఘునాథపల్లి : కోమాల్లలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపల్లి, నవంబర్ 25 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోరుతూ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం మాజీ సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మాజీ బండి యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో కొమాలలో నిర్వహించిన బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో నాయకులు, మహిళలు, ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కారుగుర్తుకే ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం ఉచితంగా 24గంటల విద్యుత్, రైతు బంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి, షాది మూబారక్ లాంటి పథకాలను బీఆర్ఎస్ అమలు చేస్తుందన్నారు. ఇది జీర్ణించుకోవలేని కాంగ్రెస్ వ్యవసాయానికి మూడు గంటలు సరిపోతుందని, కేసీఆర్ అనవసరంగా 24 గంటల విద్యుత్‌ను ఇచ్చి తెలంగాణ రైతులను సోమర్లను తయారు చేస్తున్నాడని టీ-పీసీసీ రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బంద కుమారస్వామి, కన్నారపు రాములు, మంకెని అన్నపురెడ్డి, జంగిడి యాదగిరి, వేల్పుగొండ నర్సింహులు, పెద్దగొల్ల కొమురయ్య, మేకల మురళి, పీ రవియాదవ్, వీ రాజయ్య, వీ సోములు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించాలి**

వేలేరు: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ గోదల రాజిరెడ్డి కోరారు. శనివారం మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామస్తులకు ఏవీఎం మిషన్లు చూపించి కారుగుర్తుపై ఓటు వేసి కడియం శ్రీహరిని గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడిగే అభ్యర్థులను పట్టించుకోవద్దన్నారు. ఆయనతో పాటు ఎంపీటీసీ బాలె వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు నార్లగిరి ప్రవీణ్, నాయకులు రాజు యాదవ్, భట్టు ఆదాం, తదితరులు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: ముదిరాజ్ సంఘం నాయకుల మద్దతు

**కడియం శ్రీహరికి సంపూర్ణ మద్దతు**

స్టేషన్ ఘన్‌పూర్: నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా, నిత్యం ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శనివారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి అధ్యక్షతన మున్నూరుకాపు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కండియంను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. రైతు సమన్వయ సమితి సభ్యుడు వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, మార్కెట్ డైరెక్టర్ చిగురు సరిత, మడ్లపల్లి సునీత, మాజీ సర్పంచ్‌లు ఆకుల నర్సయ్య, కే శ్రీనివాస్, పీ సుధాకర్, జగన్, మోహన్‌రావు, రాజయ్య, తోట భిక్షపతి, గాండ్ల సతీశ్, తోట రమేశ్, వెంకన్న, చిగురు కుమార్, తోట రమ, తోట కళ, గాండ్ల జ్యోతి పాల్గొన్నారు.



స్టేషన్ ఘన్‌పూర్ : శ్రీహరిని సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

**ముదిరాజ్‌ల మద్దతు ..**

జఫర్‌గఢ్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి మండల ముదిరాజ్‌ల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు జిల్లా మత్స సొసైటీ చైర్మన్ నీల రాజు శనివారం తెలిపారు. జఫర్‌గడ్‌లో మండల ముదిరాజ్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసిందన్నారు. సీఎం కేసీఆర్ ముదిరాజ్‌ల అభివృద్ధికి అన్ని విధాలా పాటుపడ్డాడని రాజు అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ముదిరాజ్‌లకు సహకార సంఘాల నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరి చేశారన్నారు. ముదిరాజ్‌ల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కు తమ మద్దతు అని, కారు గుర్తుకే ఓటేసి కడియం శ్రీహరిని లక్ష మెజార్టీతో గెలిపించుకుని సీఎం కేసీఆర్‌కు కానుకగా అందిస్తామని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స సొసైటీ నాయకులు అన్నెపు అశోక్, డైరెక్టర్ యాట రాజ్‌కుమార్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, డైరెక్టర్లు కుమార్, ఉప్పస్వామి, కృష్ణ, సారంగం, సంపత్, దర్గయ్య, రమేశ్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా వెంకన్న వార కల్యాణం..

చిల్పూరు, నవంబర్ 25 : మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వార కల్యాణం కార్తీక మాసం మొదటి శనివారం ఆలయంలో వైభవంగా నిర్వహించారు. ఆనంతరం అన్నదానం చేసిన దాతలు మొకాళ్ల సుధాకర్‌రెడ్డి-రజినీ, వైట్ల వెంకటేశ్వర్లు-నిర్మల వరంగల్ వాస్తవ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దంపతులు పొట్లపల్లి శ్రీధ ర్‌రావు-కిరణ్మయి దంపతులు, ఈవో బీ లక్ష్మీప్రసన్న, ఆలయ శాశ్వత దాత మాజీ దేవస్థానం డైరెక్టర్ లక్ష్మీమోహన్ దంపతులు, సొసైటీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, ఏఎంసీ డైరక్టర్ చల్లారపు శ్యాంసుదర్‌రెడ్డి, దేవస్థానం డైరెక్టర్లు కుంచాల సంపత్‌రాజ్, గుంపుల రవీందర్‌రెడ్డి, జంగటి కుమారస్వామి, గట్టు చేరాలు, ప్రధాన అర్చకుడు బ్రాహ్మనపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, విశాల్, రాజశేఖర్, మహేశ్, మల్లికార్జున్, లక్ష్మి పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణంలో అర్చకులు